ఇంటింటి కులాయి పనులతో రోడ్లు అస్తవ్యస్తం...

విశాలాంధ్ర-భోగాపురం : జలజీవం మిషన్ లో భాగంగా గ్రామాల్లో ఇంటింటి కులాయి పనులు వల్ల గ్రామలలో రహదారులు అస్తవ్యస్తం గా తయారయ్యాయని మండల టీడీపీ అధ్యక్షులు కర్రోతు సత్యనారాయణ సోమవారం ఎంపీడీవో చంద్రకళకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ఉన్న సిసి రోడ్లను జెసిబి లతో తవ్వేసి పైపులైన్లను సకాలంలో వేయడం లేదని అన్నారు. అలాగే తవ్వేసిన సిసి రోడ్లను కనీసం పూడ్చకుండా వదిలేస్తున్నారని తెలిపారు. ప్రస్తుతం వర్షాలు పడుతుండడంతో రోడ్లన్నీ బురదమయంగా మారాయని ప్రజలు చాల ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ప్రజలు తాగునీటికీ చాలా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.అలాగే దీనిపై గ్రామీణ సరఫరా విభాగం ఈ తోపాటు డి ఈ కి కూడా ఫిర్యాదు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. పనులు పరిశీలించిన తర్వాతే కాంట్రాక్టర్లకు బిల్లులు ఇవ్వాలని అంతవరకు నిలిపివేయాలని ఫిర్యాదులో ఆయన పేర్కొన్నారు.

ఇచ్చిన హామీలను అమలు చేయాలి

సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్సీ జల్లి విల్సన్

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీలను అమలు చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్సీ జల్లి విల్సన్ అన్నారు. సోమవారం సిపిఐ జిల్లా జనరల్ బాడీ సమావేశం స్థానిక అమర్ భవన్ లో జిల్లా కార్యదర్శి ఒమ్మి రమణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముందుగా కేరళ రాష్ట్రంలో వయనాడ్‌లో మరణించిన వారికి, ఇటీవల మరణించిన నెల్లిమర్ల నాయకులు తాలాడ సన్నీ బాబుకు రెండు నిమిషాలు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా సిపిఐ సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్సీ జల్లి విల్సన్ మాట్లాడుతూ గతంలో వైసీపీ ప్రభుత్వం ఎన్నో అరాచకాలు చేసిందన్నారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఏ ఒక్కరికి మాట్లాడేందుకు కూడా అవకాశం ఇవ్వలేదన్నారు. పోరాటాలు చేసే వారిపై అనేక కేసులు పెట్టిందన్నారు. అయితే ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ అమలు చేయాలన్నారు. హామీలు అమలు చేసేంతవరకు సిపిఐ ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు. కార్యకర్తలంతా నిరంతరం ప్రజలతో మమేకమై ప్రజలకు పార్టీ గురించి చెప్పాలన్నారు. గ్రామ స్థాయిలో పార్టీ బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. సుమారు 100 సంవత్సరములు ఘన చరిత్ర గలిగిన సిపిఐ పార్టీ అధికారంలోకి తీసుకువచ్చేందుకు ప్రతి ఒక్కరూ ప్రయత్నం చేయాల న్నారు. ప్రస్తుతం బీజేపీ కేంద్రంలో వ్యవహరిస్తున్న తీరు ప్రజలందరికీ సిపిఐ పార్టీ కార్యకర్తలంతా తెలపాలన్నారు. అనంతరం జిల్లా ఇన్చార్జి, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జి ఈశ్వరయ్య మాట్లాడుతూ ఎంతో ఘన చరిత్ర ఉన్నటువంటి సిపిఐ పార్టీ ఇటీవల జరిగిన ఎన్నికల్లో ఓటమి చెందడం బాధాకరమన్నారు. ప్రస్తుతం కోట్ల రూపాయల ఖర్చు చేసిన వ్యక్తులు మాత్రమే ఎమ్మెల్యేలు, ఎంపీలు అవుతున్నారన్నారు. ఓటుకు 5వేల వరకు ఖర్చు చేసేందుకు సైతం ప్రస్తుత పార్టీలు సిద్ధంగా ఉన్నాయన్నారు. 6 ఫార్ములా అని చెప్పి అధికారంలోకి వచ్చిన చంద్రబాబు వాటిని అమలు చేసేందుకు ఎటువంటి ప్రయత్నం చేయడం లేదన్నారు. దేశంలో దోపిడి ఉన్నంతకాలం ప్రజలు నష్టపోతున్నారని, వాటిని నిలువరించేందుకు మాత్రమే సిపిఐ పార్టీ ముందుంటుందన్నారు. గ్రామస్థాయిలో ఉన్న నాయకులంతా ప్రజా సమస్యలపై పోరాడేందుకు ఎన్నడూ సిద్ధంగా ఉండాలన్నారు. అలాగే నవంబర్ నెలలో జరిగే ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర మహాసభలకు మనమంతా సహాయ సహకారాలు అందించాలన్నారు. అనంతరం సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పీకామేశ్వరరావు మాట్లాడుతూ ఉత్తరాంధ్ర వెనుకబాటు తనమని చెప్పుకొస్తున్న ప్రస్తుత రాజకీయ పార్టీలు దానిని అభివృద్ధి చేసేందుకు మాత్రం ఎటువంటి చర్యలు చేపట్టడం లేదన్నారు. అగ్రిగోల్డ్ బాధితులకు కొంతమేర న్యాయం చేసిన ఘనత సిపిఐకే దక్కిందన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఐ పార్టీని గెలిపించుకునేందుకు ప్రతి ఒక్కరూ సిద్ధంగా ఉండాలన్నారు కమ్యూనిస్టు పార్టీపై చిత్తశుద్ధి ఉన్నవారు మాత్రమే రానున్న కాలంలో సభ్యత్వం తీసుకోవాలన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి %జశీఎఎఱ% రమణ మాట్లాడుతూ 100 సంవత్సరాల గణ చరిత్ర కలిగిన సిపిఐ జెండా జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని గ్రామాల్లో ఎగరవేయాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందన్నారు. రానున్న కాలంలో జిల్లావ్యాప్తంగా ఉన్న అన్ని గ్రామాల్లో సిపిఐ పార్టీని గెలిపించుకునేందుకు ప్రతి కార్యకర్త ఒక సైనికులు వలె కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శులు బొగత అశోక్ ,అలమండ ఆనందరావు,జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్ రంగరాజు, బాయి రమణమ్మ, కోట అప్పన్న, నాగభూషణం, దేగల అప్పలరాజు, పురం అప్పారావు, కే స్రవంతి, బి వాసు తదితరులు పాల్గొన్నారు.

నూతన వస్త్ర దుకాణం ప్రారంభించిన ఎమ్మెల్యే కోళ్ల

విశాలాంధ్ర-శృంగవరపుకోట: సోమవారం ఉదయం విశాఖపట్నం బీచ్‌రోడ్ లో గల తనమయ స్టూడియో బోటిక్యూ షాప్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న శృంగవరపుకోట నియోజక వర్గ ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి. అనంతరం షాప్ లో గల వస్త్రాలను ఆభరణాలను పరిశీలించడం జరిగింది. కార్యక్రమంలో మేనేజింగ్ పార్ట్నర్ శిరీష గ్రంధి, ఎన్సిఎస్ ట్రస్ట్ నారాయణ శ్రీవివాస్, శ్రీహర్ష, నవీన్, రామదేవి, లాలం హసీతా నాయుడు మరియు తెలుగు దేశం పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

ఖరీఫ్ సాగుకు నీరు విడుదల చేసిన ఎమ్మెల్యే కళా వెంకటరావు

విశాలాంధ్ర-గుర్ల : మండలంలోని తాతావారి కిట్టలి గ్రామ పరిధిలో గడిగెడ్డ రిజర్వాయర్ నందు రైతన్నలతో కలిసి ఖరీఫ్ సాగుకు నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా కళావెంకటరావు మాట్లాడుతూ ప్రతి రైతు సుభిక్షంగా ఉండాలన్నదే చంద్రన్న ధ్యేయం అన్నారు. రైతులంతా నీటి వనరులను సక్రమ పద్ధతిలో ఉపయోగించుకుని ఖరీఫ్ పంటలను సాగు చేసుకోవాలని అన్నారు.రైతాంగం ఆశలను చిగురింప చేసి,వరి సాగుకు నీరిచ్చి,రైతాంగానికి అండగా నిలుస్తున్న సీఎం చంద్రబాబుకి రైతన్నల తరుపున కృతజ్ఞతలు తెలిపారు రైతుల పక్షపాతి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని అన్నారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర బీసీ సెల్ ఆర్గనైజర్ సెక్రెటరీ వెన్ని సన్యాసినాయుడు, టి కిరణ్ బాబు, మండల పార్టీ అధ్యక్షులు మహేశ్వరరావు, సంచాన సన్యాసినాయుడు,టీడీపీ నాయకులు, వివిధ కార్యవర్గ సభ్యులు, అధికారులు, కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు.

వైద్య శిబిరాన్ని ప్రారంభించిన న్యాయమూర్తి వాణి

విశాలాంధ్ర- శృంగవరపు కోట : ఎస్.కోట మండల న్యాయ సేవా సంస్థ ఆధ్వర్యంలో మండలం లోని కొట్టాం గ్రామంలో సోమవారం నిర్వహించిన వైద్య శిబిరాన్ని మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, ఎస్.కోట జూనియర్ సివిల్ జడ్జి కోర్టు న్యాయమూర్తి కుమారి సబ్బవరపు వాణి ప్రారంభించారు. ఈ శిబిరంలో కొట్టాం పీహెచ్సీ వైద్యాధికారి జె.హారిక సేవలందించారు. శిబిరానికి హాజరైన పలువురు రోగులు, న్యాయవాదులకు బీపీ, షుగర్, లివర్, కిడ్నీ తదితర పరీక్షలు నిర్వహించారు. రోగులకు అవసరమైన మందులను పంపిణీ చేశారు. అనంతరం పీహెచ్సీలోని పలు విభాగాలు, అందుబాటులో ఉన్న మందులను న్యాయమూర్తి పరిశీలించారు. అత్యవసరమైన కుక్కకాటు, పాముకాటు మందులు, హెపటైటిస్, బీసీజీ వంటివి కూడా అందుబాటులో ఉన్నాయని వైద్యాధికారి హారిక స్పష్టం చేశారు. కాగా పీహెచ్సీ ద్వారా మండల పరిధిలోని ప్రజలకు, గిరిజనులకు అందిస్తున్న వైద్య సేవలపై న్యాయమూర్తి వాణి ఆరా తీశారు. వైద్య శిబిరంలో ఎస్.కోట సెకెండ్ క్లాస్ మేజిస్ట్రేట్ జి.అప్పలనాయుడు, న్యాయవాదుల సంఘ అధ్యక్ష, కార్యదర్శి జి.సూరిదేముడు, బి.సత్యన్నారాయణ, సీనియర్ న్యాయవాదులు అల్లు సత్యాజీ, బి.త్రిమూర్తులు, వారాది ఈశ్వరరావు, డబ్ల్యు.ఎస్. శర్మ, టీవీఆర్ మూర్తి, ఎల్.అప్పారావు, బొడ్డు వెంకటరావు, పీహెచ్సీ సీహెచ్ఓ ఎం.తారకరావు, వైద్య సిబ్బంది, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

7 కిలోల కణితి తొలగింపు

మహిళ ప్రాణాలు కాపాడిన జిఎంఆర్ కేర్ హాస్పిటల్ వైద్యులు

విశాలాంధ్ర-రాజాం : ఒరిస్సా రాష్ట్రం ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రమైన పూరి పట్టణానికి చెందిన రాజ్యలక్ష్మి(పేరు మార్చటం జరిగింది) అనే మహిళ తీవ్రమైన కడుపునొప్పితో బాధపడుతూ ఉండేవారు. చాలాచోట్ల చూపించినా,సరైన చికిత్స లభించక,చాలా ఇబ్బందులకు గురయ్యారు.శ్రీకాకుళం కు చెందిన సామాజిక కార్యకర్త ద్వారా జిఎంఆర్ కేర్ ఆసుపత్రిలో లభిస్తున్న వైద్య సేవలు గురించి ఆమె తెలుసుకున్నారు.ప్రముఖ స్త్రీ వైద్య నిపుణురాలైన డాక్టర్ యడ్ల నీరజారాణి ని సంప్రదించారు. అవసరమైన పరీక్షలు నిర్వహించగా, కడుపులో కణితి ఉన్నట్లు నిర్ధారణ అయింది.అతి తక్కువ ఖర్చుతోనే ఆసుపత్రిలో ఆపరేషన్ నిర్వహించి, సదరు మహిళ గర్భం నుండి 7 కిలోల కణితిని తొలగించారు.సమయానికి ఆపరేషన్ ద్వారా కణితిని తొలగించకపోతే, ప్రాణ ముప్పు తప్పదని డాక్టర్ నీరజారాణి తెలిపారు. గతంలో కరోనా సమయంలో ఆపరేషన్ ద్వారా,ఒక మహిళ గర్భం నుండి 8.5 కిలోల కణితిని,డాక్టర్ నీరజారాణి విజయ వంతంగా తొలగించారు.ఈ సందర్భంగా సుదూరం నుండి ఆసు పత్రికి వస్తే, ప్రాణాపాయం నుండి కాపాడిన ఆసుపత్రి యాజమా న్యానికి,వైద్య సిబ్బందికి,రాజ్యలక్ష్మి కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలియజేశారు. వేరెవరికైనా, ఇటువంటి సమస్యలతో బాధపడితే తక్షణం తమ ఆసుపత్రిని సంప్రదించాలని,తగు వైద్య సేవలు వినియోగించుకోవాలని జిఎంఆర్ ఆసుపత్రి ఎండి డాక్టర్ దామెర రాజేంద్ర కోరారు.

వేదికకు 265 అర్జీలు

విశాలాంధ్ర-విజయనగరం: ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎస్.డి. అనిత ప్రజలనుంచి వినతులు స్వీకరించారు. మొత్తం 265 అర్జీలు అందాయి. భూ సమస్యలకు సంభందించి 130, పింఛన్లు మంజూరు చేయాలని తదితర అంశాలపై డిఆర్డిఏకు 87 వినతులు అందాయి. ఇంకా విద్యాశాఖకు సందించి 4, మున్సిపాలిటీకి 10, విద్యుత్ శాఖకు 8, హౌసింగ్ కు 1, పంచాయితీ శాఖకు 12, గ్రామ వార్డు సచివాలయాలకు సంభందించి 6, వైద్య ఆరోగ్య శాఖకు 5, డిసిహెచ్ఎస్ 2 వినతులు వచ్చాయి.

కలెక్టర్ల సదస్సులో ఆన్లైన్ ద్వారా పాల్గొన్న జెసి కార్తీక్

విశాలాంధ్ర-విజయనగరం: రాష్ట్ర రాజధాని అమరావతిలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సోమవారం నిర్వహించిన కలెక్టర్ల సదస్సులో, జిల్లా నుంచి జాయింట్ కలెక్టర్ కె.కార్తీక్ ఆన్లైన్ ద్వారా పాల్గొన్నారు. ఈ సదస్సులో నిర్వహించిన వివిధ శాఖల సమీక్షను, కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలునుంచి తిలకించారు. జెసితో పాటు వివిధ శాఖల అధికారులు కూడా పాల్గొన్నారు.

జీవో 117 ను రద్దు చేయాలి : యూటీఎఫ్

విశాలాంధ్ర-గంట్యాడ : ప్రస్తుత విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తన ఎన్నికల ప్రచారయాత్రలో భాగంగా విద్యార్థుల భవిష్యత్తును విద్యార్థులను దృష్టిలో పెట్టుకొని విద్యార్థుల భవిష్యత్తుకు ఆటంకంగా మారిన జీవో 117 జీవోనురద్దు చేస్తామని హామీ ప్రకటన చేశారు. ఉన్నత పాఠశాలలో పూర్వస్థితి ప్రకారంగా ఆరు నుంచి పది తరగతులు ప్రాథమిక విద్యా పాఠశాలలో అనగా ఒకటి నుంచి ఐదు తరగతులు ప్రాథమిక పాఠశాలలో ఉండే విధంగా జీవో ను రద్దుచేసి తగిన ఉత్తర్వులు ఇచ్చేందుకు యుటిఎఫ్ సంఘం జిల్లా ప్రధాన బాధ్యులు తిరుపతినాయుడు స్థానిక మండలానికి చెందిన యుటీఎఫ్ నాయకులు మండల ఎంఈఓ 1. 2లకు వినతిపత్రం సమర్పించారు.

వీఆర్ఏల సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర -లక్కవరపుకోట: మండలం లోని వివిధ గ్రామాలలో పనిచేస్తున్న వీఆర్ఏలు సమస్యలు పరిష్కరించాలని వీఆర్ఏల మండల సంఘం అధ్యక్షులఈర్ల రాంబాబు తెలిపారు సోమవారం తహసీల్దార్ డి ఎం జి ఎస్ ప్రసాద్ కి వినతి పత్రం ఇచ్చిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిసిఎల్ఏ ఇచ్చిన రూల్స్ కు విరుద్ధంగా ప్రస్తుతం సీసీఎల్ఏ కార్యాలయం నుచి వీఆర్ఏలకు రాత్రి సమయంలో విధులు చేయించడం బాధాకరంగా ఉందని, వి ఆర్ ఏ లకు ఉద్యోగ భద్రత కల్పించాలని, ఖాళీగా ఉన్న అటెండర్, వాచ్మెన్, రికార్డ్ అసిస్టెంట్, వీఆర్ఏ పోస్టులను అర్హులైన వీఆర్ఏలకు ప్రమోషన్లు ఇచ్చి భర్తీ చేయాలని , తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న విధంగా ఏపీ రాష్ట్రంలో వీఆర్ఏలకు కూడా పేస్కేలు అమలు చేయాలని, నామినేలుగా పనిచేస్తున్న వీఆర్ఏలను వీఆర్ఏలుగా గుర్తించాలి అని డిమాండ్ చేశారు తహసీల్దార్ స్పందిస్తూ ప్రభుత్వానికి నివేదిస్తామని తెలిపారు. కార్యక్రమంలో వీఆర్ఏలు వంగలపూడి సోంబాబు, గొల్ల రామకృష్ణ, కాటపల్లి అచ్చన్న, బండ నారాయణమ్మ, పి రామచంద్ర రావు తదితరులు పాల్గొన్నారు.

బీచ్ కబడ్డీ పోటీల్లో జిల్లా జట్టుకు ప్రధమస్థానం

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : ఈనెల 2 నుండి 4 వరకు నెల్లూరు జిల్లా ఇందు కూరుపేట లో జరిగిన 11 వ రాష్ట్రస్థాయి స్త్రీ పురుషుల బీచ్ కబడ్డీ ఛాంపియన్‌షిప్ లో జిల్లా స్త్రీల జట్టు ప్రథమ స్థానం సాధించింది. ఈ సందర్భంగా నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి చేతుల మీదుగా విజేతలు బహుమతులు స్వీకరించారు. ఈ విజయము పట్ల జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఏ .రంగారావు దొర, కె వి ప్రభావతి ఆర్గనైజింగ్ కార్యదర్శి లక్ష్మణరావు ట్రెజరర్ ఈశ్వరరావు తదితరులు అభినందించారు. రానున్న కాలంలో క్రీడాకారులు జిల్లాకు మంచి పేరు తీసుకు వస్తారని ఆకాంక్షిస్తున్నమన్నారు.

వీఆర్ఏల సమస్యల గుర్తించి పదోన్నతి కల్పించాలి



విశాలాంధ్ర-వేపాడ: మండలంలోని 29 రెవిన్యూ గ్రామాలల్లో పనిచేస్తున్న వీఆర్ఏలు సమస్యలు పరిష్కరించాలని వీఆర్ఏల మండల సంఘం అధ్యక్షుడు గట్టు వెంకన్న తెలిపారు. సోమవారం ఇంచార్జ్ తహసిల్దార్ కే. సన్యాసినాయుడికి వినతిపత్రం అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత సిసిఎల్ఏ ఇచ్చిన నిబంధనలకు విరుద్ధంగా ప్రస్తుతం సీసీఎల్ఏ కార్యాలయం నుంచి వీఆర్ఏలకు రాత్రి సమయంలో విధులు నిర్వహించాలని చెప్పడం బాధాకరమన్నారు.వి ఆర్ఏలకు పదోన్నతి కల్పించి ఉద్యోగ భద్రత కల్పించాలని, ఖాళీగా ఉన్న అటెండర్,వాచ్మెన్, రికార్డ్ అసిస్టెంట్, వీఆర్ఏ పోస్టులను అర్హులైన వీఆర్ఏలకు ప్రమోషన్లు ఇచ్చి భర్తీ చేయాలని,తెలంగాణ రాష్ట్రంలో వలే అమలవుతున్న విధంగా ఏపీ రాష్ట్రంలో వీఆర్ఏలకు కూడా పేస్కేలు అమలు చేయాలని, నామినీలుగా పనిచేస్తున్న వీఆర్ఏలను వీఆర్ఓలుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. ఇంచార్జ్ తహసీల్దార్ కె. సన్యాసినాయుడు,మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఆర్. రామలక్ష్మి, స్పందిస్తూ ప్రభుత్వానికి నివేదిస్తామని తెలిపారు. కార్యక్రమంలో వీఆర్ఏలు గాడి అప్పారావు,రాజు తదితరులు పాల్గొన్నారు.

సార్వత్రిక విద్యతో మళ్ళీ చదువుకు అవకాశం ...



విశాలాంధ్ర-భోగాపురం: విద్యకు దూర మైన వారు మళ్లీ చదువుకునేందుకు వీలు గా ప్రభుత్వం సార్వత్రిక విద్యా విధానాన్ని ప్రవేశపెట్టిందని ఎంపీడీవో చంద్రకళ అన్నారు. మండల విద్యాశాఖ అధికారులు ఆధ్వర్యంలో మండల అధికారులతో సార్వత్రిక విద్యా విధానం పై ఎంపీడీవో అధ్యక్షతన సోమవారం సమావేశం నిర్వహించారు. ఎంఈఓ లు ఎం రమణమూర్తి, బి చంద్రమౌళి లు మాట్లాడుతూ పాఠశాల విద్యను మధ్యలో మానేసిన వారు, పదవ తరగతి, ఇంటర్మీడియట్లో తప్పిన వయోజనులు మళ్లీ చదువుకునేందుకు వీలుగా ప్రభుత్వం సార్వత్రిక విద్యా విధానం ప్రవేశపెట్టిందన్నారు. ఇది మహిళలకు, పలు వృత్తుల్లో వ్యాపార రంగాల్లో ఉన్నవారికి ఉద్యోగులకు ప్రజాప్రతినిధులకు, వివిధ సంఘాల సభ్యులకు,సామాజికంగా ఆర్థికంగా వెనుకబడిన వర్గాల వారికి ఇది సువర్ణ అవకాశమని తెలిపారు. సార్వత్రిక విద్యాపీఠం ద్వారా ప్రయోజనాలు అందించే లక్ష్యంతో వయసుతో సంబంధం లేకుండా మహిళలు పురుషులు చదువుకునేందుకు ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని తెలిపారు. ఈ విధానం ద్వారా సెలవు రోజుల్లో అభ్యాసకులకు అనుభవజ్ఞులైన గురువులతో పాఠాలు బోధిస్తారన్నారు. పది, ఇంటర్ ప్రవేశాల దరఖాస్తుకు, రుసుము వివరాల కోసం దగ్గర్లో ఉన్న ఉన్నత పాఠశాలలో గాని మండల విద్యాశాఖ కార్యాలయం గానీ సంప్రదించాలని కోరారు

విద్యా విధానంపై ప్రభుత్వం దృష్టి సారించాలి

విశాలాంధ్ర-గరివిడి : ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు స్థానిక ఉపాధ్యాయులు నూతన విద్యావిధానాలపై ప్రభుత్వం దృష్టి సారించాలని మండల స్థాయి అధికారులకు వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ 117 జి. ఓ. రద్దు చేయాలని, రెండు మీడియం లు సమాన్తరంగా కొనసాగించాలని, ఒకే సిలబస్, ఒకే పరీక్ష విధానం అమలు చేయాలని, ప్రీ ప్రైమరీ తో పాటు ప్రాథమిక పాఠశాలలో 1నుండి 5 తరగతులు కొనసాగించాలని, పాఠశాల గ్రాంట్స్ విడుదల చేయాలని వినతి పత్రాన్ని గరివిడి మండల యూటీఎఫ్ నాయకత్వం తహసీల్దార్ సిహెచ్ బంగారు రాజు కి మండల విద్యాశాఖ అధికారి పి రామారావు, ఎంపీడీవో మధుసూదనరావు లకు వినతి పత్రాలు అందజేశారు. కలెక్టర్ ద్వారా ప్రభుత్వానికి తెలియ జేసి ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని కోరారు . ఈ కార్యక్రమంలో రాష్ట్ర బాధ్యులు డి.రాము, ఎ. సత్య శ్రీనివాసు, జిల్లా కార్య దర్శి సూరి శ్రీను, మండల బాధ్యులు ఎం.రవికుమార్, డి.సతీష్, జి. లక్ష్మణ, ఐక్య సత్యనారాయణ ఎం. నిర్మల కోట్ల రమణ, త్రినాధ్ తదితరులు పాల్గొన్నారు

జెఎం చానల్ పూడికతీతలను తీయించండి

కలెక్టర్ గ్రీవెన్స్‌లో మాజీ సర్పంచ్ త్రివేణి ఫిర్యాదు

విశాలాంధ్ర-జామి: మండల కేంద్రమైన జామిలోని జామి-అన్నం రాజుపేట ప్రధాన కాలువలో పూడికతీతలు తీయించాలని మాజీ సర్పంచ్ ఇప్పాక వెంకటత్రివేణి సోమవారం జిల్లా గ్రీవెన్స్‌లో ఫిర్యాదు చేసారు. గ్రామానికి ఆనుకుని ప్రవహిస్తున్న ఈకాలువలో ఏళ్ళ తరబడి పూడిక తీతలు లేకపోవడంతో చెత్తా చెదారాలతో నిండి పోయిందని, మొక్కలు సైతం పెరిగిపోవడంతో నీటి సరఫరా సక్రమంగా జరగడం లేదని తెలిపారు. దీంతో దుర్వాసన వస్తోందని, సమీపంలో ఉన్న బిజి కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. అలాగే జామిలో బిసిలకు వినియోగిస్తున్న శ్మశాన వాటిక విశాఖ-రాయపూర్ హైవే నిర్మాణంలో పూర్తిగాపోతోందని, ప్రత్యామ్నాయంగా స్థలం కేటాయించాలని కోరారు.ఈ వినతి పత్రం అందజేసిన వారిలో టీడీపీ నేత బొట్ట రమణ, అక్కివరపు కృష్ణ, ఇప్పాక ఈశ్వరరారవు, రామునాయుడు తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో పశువుల అక్రమ రవాణా అపాలి

రాష్ట్ర గోసంరక్షణ సమైఖ్య డిమాండ్

విశాలాంధ్ర-జామి: రాష్ట్రంలో ఏజిల్లాలోనూ లేనంగా భారీస్థాయి లో మన విజయనగరం జిల్లాలో పశువుల అక్రమ రవాణా జరుగుతోందని, దీనిని అరికట్టేందుకు జిల్లా కలెక్టర్, ఎస్పీలు తక్షణమే చర్యలు తీసుకోవాలని ఎపిగోసంరక్షణ సమైఖ్య రాష్ట్రఅధ్యక్షుడు లోగిశరామకృష్ణ డిమాండ్ చేసారు. జామిలోని తహశీల్దార్ కార్యాలయంలో ఉన్న మహాత్మాగాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేసి తమ నిరసన తెలిపారు. అనంతరం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ జిల్లాలో అధికారులు పశువుల అక్రమ రవాణా అరికట్టడంలో విఫలమయ్యా రన్నారు. రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం, జిల్లాకు కొత్త అధికారులు వచ్చినా ఎటువంటి చర్యలు చేపట్టలేదని ఆరోపించారు. అధికారులు అక్రమ రవాణా దారులపై కేసులు పెట్టేందుకు ముందుకు రావాలన్నారు. లేని యెడల అధికారుల నిర్లక్ష్యం, అవినీతిపై హైకోర్టులో ఫిల్ వేస్తామని హెచ్చరించారు. ఈసందర్భంగా అధికారులకు మంచి బుద్ధి కలగాలని, పశువుల అక్రమ రవాణా ఆగాలని నినాదాలు చేసారు.ఈ కార్యక్రమంలో తాటిపూడి పైడితల్లి, కెవిఆర్.సత్యనారాయణ,కోట పైడితల్లి, సింహాద్రి ఆనంద్, నీలాపుదేవి, అంబటి రోజా, జ్యోతి, మధులత తదితరులు పాల్గొన్నారు.

హుదూద్ కాలనీ సమస్యలు పరిష్కరించాలి: సీపీఐ

విశాలాంధ్ర -విజయనగరం టౌన్ : జామి మండలం అలమండ గ్రామంలో హుదుద్ కాలనీ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద సిపిఐ ఎస్ కోట నియోజకవర్గం కార్య దర్శి దేగల అప్పలరాజు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి డిఆర్ఓ అనితకు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా దేగల అప్పలరాజు మాట్లాడుతూ అలమండ గ్రామంలో 2014లో హుదూద్ తుఫాను వల్ల నష్టపోయిన వారిని గుర్తించి 160 ఇల్లు నిర్మించడం జరిగిందన్నారు. అయితే అప్పటి లబ్ధిదారుల్లో 135 మంది మాత్రమే లాటరీ పద్ధతి ద్వారా తమ పేర్లు అధికారులు కేటాయించడం జరిగిందన్నారు.మిగిలిన 25 మంది లబ్ధిదారులు మరణించిన వారసులకు ఇల్లు కేటాయించాలన్నారు. ఇల్లు రిపేరు చేయించాలి లేదా డబ్బులు ఇవ్వాలన్నారు. మౌలిక సదుపాయాలు మంచినీరు, కాలువలు, రోడ్లు తదితర సమస్యలు పరిష్కరించాలన్నారు. పెండింగ్ లో ఉన్న ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణం పూర్తి చేసి అన్ని ఇళ్లకు మంచినీరు సరఫరా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఈశ్వరరావు, సిహెచ్ కృష్ణ, రవి ప్రసాద్, సరోజినీ తదితరులు పాల్గొన్నారు.

సాహిత్య ఉత్సవాలకు గౌరీ నాయుడుకు ఆహ్వానం

విశాలాంధ్ర-లక్కవరపుకోట: మండలంలోని కిత్తన్నపేట గ్రామానికి చెందిన యువ రచయిత, సాహితీవేత్త, విశ్లేషకుడు, డాక్టర్ కిలారి గౌదు నాయుడు కి బెంగళూరు లో ఆగస్టు 9 నుండి మూడు రోజులపాటు నిర్వహించే ముక్కు బ్రహ్మ సాహిత్య ఉత్సవాలకు డాక్టర్ కిలారి గౌరీ నాయుడికి ఆహ్వానం లభించిందని తెలిపారు . మండల కేంద్రంలోని విలేకరులతో మాట్లాడుతూ ఈ సాహిత్య ఉత్సవాలలో భాగంగా నిర్వహిస్తున్న సాహితీవేత్తల సమ్మేళనంలో పాల్గొని సాహిత్యం-సమాజం-యువత అనే అంశంపై ప్రసంగిస్తారు. అలాగే ప్రాచుర్ అన్న కర్తల ప్రతినిధుల సదస్సులో పాల్గొని కళ కేళి ప్రచురణ సంస్థ తరుపున ప్రతినిధిగా పాల్గొని పత్ర సమర్పణ చేస్తారు అని తెలిపారు. సోమ సుందర్ లిటరరీ ట్రస్ట్ కోఆర్డినేటర్ గా, రాచకొండ నరసింహ శర్మ సాహితీ సంస్థ వైస్ ప్రెసిడెంట్గా సాహిత్య రంగానికి గౌర నాయుడు చేస్తున్న సేవలకు గుర్తింపుగా ఈ అరుదైన గౌరవం లభించిందని తెలిపారు . తమిళ, మలయాళ, కన్నడ భాషలకు చెందిన సాహితివేత్తలను ప్రచురణకర్తలను ఒకే వేదిక మీద తీసుకువచ్చి పరస్పరం చర్చలు జరపడం ఈ ఉత్సవాల ఉద్దేశం అని గౌరనాయుడు పేర్కొన్నారు. సాహిత్య, సంగీత, సాంస్కృతిక కళారంగాలలో గౌరు నాయుడు చేస్తున్న కృషికి జాతి స్థాయిలో గుర్తింపు లభించడం పట్ల రచయితలు కవులు కళాకారులు అభినందనలు తెలిపారు. రాచకొండ నరసింహ శర్మ సాహితీ సంస్థ కార్యవర్గ సభ్యులు అభినందనలు తెలిపారు అని తెలిపారు.

ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడాలి

యుటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శిరెడ్డి మోహన్ రావు

విశాలాంధ్ర-వంగర: పాఠశాల విద్యా రంగంలో నెలకొన్న సమస్యలను సత్వరమే పరిష్కరించాలని యూటీఫ్ రాష్ట్ర కార్యదర్శి రెడ్డి మోహన రావు డిమాండ్ చేశారు. సోమవారం నాడు వంగర మండల యూటీఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని యూటీఫ్ వంగర శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ కమిటీ సమావేశంలో మోహన్ రావు పాల్గొని మాట్లాడుతూ ప్రస్తుతం పాఠశాల విద్యా రంగంలో నెల కొన్న సమస్యలను సత్వరమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈ సందర్భంగా వారు 117 జీఓ ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా ప్రీ ప్రైమరీ తో పాటు ఒకటి నుండి ఐదు తరగతులను ఒకే పాఠశాలగా నడపాలని, ఉపాధ్యాయులను బోధనేతర పనుల నుండి మినహాయించి పని భారం తగ్గించాలని,ప్రభుత్వ పాఠశాలల్లో రెండుమీడియం లో బోధన కొనసాగించాలని కోరారు. పాఠశాల మెంటనెన్సు గ్రాంట్ విడుదల చేయాలని,అసంబద్ధ ఆన్లైన్ ఉపాధ్యాయుల సర్దుబాటు ఆలోచన నుండి విరమించాలని, ప్రతి తరగతికి ఒకటపాధ్యాయుడుఉండేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలోవంగర మండల యుటిఎఫ్ అధ్యక్షులు ఎం ప్రసాద్, ప్రధాన కార్యదర్శి గౌరీశంకరరావు, జిల్లా కౌన్సిల్ సభ్యులు కాంబోతుల రమణ,కె .చూడమనేందర్, కె తిరుపతి రావు, పి మురళి,కె తిరుపతి రావు,వై.మురళి పాల్గొన్నాను.

ఇసుక పంపిణీ లో విమర్శలు కు అవకాశం లేకుండా చర్యలు చేపట్టాలి : తహశీల్దార్ శ్రీను

విశాలాంధ్ర-బొబ్బిలి : పట్టణం గ్రోత్ సెంటర్ లో గల ఇసుక స్టాక్ పాయింట్ ను తహశీల్దార్ ఎమ్. శ్రీను పరిశీలన చేశారు. ఎటువంటి విమర్శలకు తావులేకుండా సక్రమంగా ఇసుకను పంపిణీ చేయాలని ప్రాధాన్యత క్రమంలో మొదటి వచ్చిన వాహనాలలో ఇసుకను లోడ్ చేయాలని తహశీల్దార్ ఆదేశించారు.మిగతా వాహనాలన్నీ బయటనే ఉండేటట్లు చూసుకోవాలని సిబ్బంది కి సూచనలు చేశారు . ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ కళ్యాణ్ చక్రవర్తి పాల్గొన్నారు.

కృష్ణ గోదావరి నీటి హక్కులకై ఉద్యమం ఉధృతం చేస్తాం

ఏపీ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి ఈశ్వరయ్య

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: కృష్ణ గోదావరి నీటి హక్కులకై ఉద్యమం ఉధృతం చేస్తామని ఏపీ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు అన్నారు సోమవారం కృష్ణ గోదావరి నది జలాల పునః పంపిణీ ద్వారా రాష్ట్ర నీటి హక్కులను పరిరక్షించాలని డిమాండ్ చేస్తూ అన్ని జిల్లాల కలెక్టర్ల ద్వారా సీఎం చంద్రబాబుకు ఏపీ రైతుసంఘం వినతిపత్రాలను అందజేయడంలో భాగంగా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో డి ఆర్ ఓ అనితకు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి ఈశ్వరయ్య వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ ముందు కృష్ణానదీ జలల పున: పంపిణీ ద్వారా రాష్ట్ర నీటి హక్కులను కాపాడాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. ఈనెల రెండో వారంలోపు ప్రభుత్వం తమ వాదనలతో కూడిన నివేదికను ఇవ్వాలని బి బ్రిష్ కుమార్ ట్రిబ్యునల్ కోరిందని గుర్తుచేశారు. ఇప్పటికే రెండు, మూడు విడతలుగా గత ప్రభుత్వ హయాంలో ట్రిబ్యునల్ ఆదేశించినప్పటికీ, ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. కేంద్ర ప్రభుత్వంలోని జలశక్తి విభాగం నుంచి 6 అక్టోబరు 2023న గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేశారని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం కృష్ణా, గోదావరి వరదల నుంచి తమకు కేటాయించిన/కేటాయించాల్సిన నీటిని సమగ్రంగా విశ్లేషించి మన రైతాంగం పక్షాన బ్రిజేష్ కుమార్ ముందు మన వాదనలు విన్నవించాలన్నారు. ఏపీ విభజన చట్టానికి వ్యతిరేకంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్మిస్తున్న/నిర్మించబోయే పాలమూరు-రంగారెడ్డి, దిండి ప్రాజెక్టు, కల్వకుర్తి ఎత్తి పోతల పథకం (రెండో విడత) ప్రాజెక్టులతో దిగువ రాష్ట్రమైన ఆంధ్ర ప్రదేశ్కు జరిగే అనర్థాలను ట్రిబ్యునల్ వారికి నివేదించాలని కోరారు. గోదావరి నీటి పంపిణీపై చర్చించేందుకు ఉభయ రాష్ట్రాల మధ్య ప్రత్యేక ట్రిబ్యునల్ ఏర్పాటు చేయాలన్నారు. ప్రతి ఏటా పులిచింతలలో 30.23 టీఎంసీల నీరు ఉండేలా చూడాలని, కృష్ణా డెల్టాకు జూన్ మొదటి వారంలో నారుమళ్లు పెంచుకునేందుకు నీరు విడుదల చేయాలన్నారు. ప్రజల తాగునీటి అవసరాలకు నాగార్జున సాగర్ నుంచి నీటిని విడుదల చేసే ఏర్పాటు చేయాలని, ఆయా అంశాలపై చర్చించేందుకు రాజకీయ పార్టీలు, రైతు సంఘాలు, సాగునీటి రంగ నిపుణులతో సీఎం చంద్రబాబు సమావేశం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి దేగల అప్పలరాజు తదితర రైతులు పాల్గొన్నారు.

విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలపై దృష్టి సారించాలి

ఎంఈఓ-2 బాల భాస్కరరావు

విశాలాంధ్ర-వేపాడ: విద్యార్థుల విద్యాభ్యాసన సామర్థ్యాలపై ఉపాధ్యాయులు దృష్టి సారించాలని ఎంఈఓ-2 పి.బాల భాస్కరరావు అన్నారు. మండలంలోని బక్కునాయుడుపేటలో గల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను ఆయన సందర్శించారు.ఈ సందర్భంగా పాఠశాల పరిసరాలను పాఠశాల టాయిలెట్స్,ప్రధానమంత్రి పోషణ,తరగతి గది నిర్వహణను టీఎల్ఎంను గోడ పత్రికలను పాఠశాల నిర్వహణకు సంబంధించిన కాల నిర్ణయ పట్టిక, పరిశీలించారు విద్యార్థుల యొక్క అభ్యసన సామర్థ్యాలు పరిశీలనలో 1వ తరగతి నుంచి 5వ తరగతివరకు విద్యార్థులకు వర్క్ బుక్స్,అభ్యసన సామర్థ్యలను పరిశీలించారు.ఉపాధ్యాయుల బోధన అంశాల పట్టిక, డైరీలు పరిశీలించారు.

తల్లి పాల వారోత్సవాలలో అవగాహన ర్యాలీ

విశాలాంధ్ర -మెంరక ముడిదాం: తల్లిపాలు వారోత్సవాలు ఈ నెల ఒకటో తేదీ నుండి ఏడో తేదీ వరకు ఈ కార్యక్రమాల్లో నిర్వహిస్తారు దానిలో భాగంగా సోమవారం నాడు గరుగబిల్లి సెక్టార్ పరిధిలో గల శాతంవలస గ్రామంలో గల అంగన్వాడీ సెంటర్ లో తల్లిపాలు వారోత్సవాలు ర్యాలీలో "తల్లిపాలు ముద్దు- డబ్బా పాలు వద్దు వంటి నినాదంతో ర్యాలీలో గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అంగన్వాడి సూపర్వైజర్ నాగమణి డాక్టర్ అజిత్ బాబు మాట్లాడుతూ తల్లిపాల వలన బిడ్డలకు కలిగిన ప్రయోజనాలను తల్లులకు అవగాహన కల్పించారు. మొదటి గంట లోపు ముర్రుపాల లో కొలెస్ట్రాల్ ఉంటుంది కావున పిల్లలకు రోగ నిరోధక శక్తి, బ్రెస్ట్ క్యాన్సర్, రాకుండా ఉంటుంది ఆరు నెలల వరకు పిల్లలకు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని. రోజుకు కనీసం ఏడు సార్లు తక్కువ కాకుండా పాలు ఇవ్వవలి తల్లిపాలు ఇచ్చేటప్పుడు తల్లి బిడ్డకు అప్యాయంగా ఇవ్వాలి. ఆరు నెలల తర్వాత తల్లిపాలతో పాటు అదునపాహారం ఇవ్వవచ్చునని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సిబ్బంది ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

దత్తిరాజేరులో తల్లిపాల వారోత్సవాలు

దత్తిరాజేరు : మండల పరిధిలో గల10 హెల్త్ వెల్నెస్ సెంటర్ల తాలూకా అంగన్వాడి సెంటర్ లలో అంగన్వాడీ టీచర్ లు ఆధ్వర్యంలో సోమ వారం ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు.టి బూర్జివలస గ్రామంలో దత్తిరాజేరు ప్రాథమిక వైద్యాధికారి ఆనంద్ తల్లిపాలు వారోత్సవాలు కార్యక్రమంలో పాల్గొన్నారు. బాలింతలతో ప్రత్యక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొదటి 6 నెలల బిడ్డకు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని తెలియజేశారు. అలాగే తల్లులు ఆ 6 నెలలు గర్భస్థ సమయంలో లాగే బలవర్ధకమైన పాలు కోసం ఐరన్,బీ కాంప్లెక్స్,మరియు కాల్షియం మాత్రలు వేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్లు, ఎమ్ ఎల్ హెచ్ పి లు, ఏఎన్ఎంలు, ఆశాలు, ఆయాలు బాలింతలు మరియు గర్భిణీలు పాల్గొన్నారు.

ఘనంగా కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయ వ్యవస్థాపక దినోత్సవం

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయం లో ఆరవ వ్యవస్థాపక దినోత్సవ ఉత్సవాలు సోమవారం ఘనంగా జరిగాయి. ఈ సంధర్భంగా సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ఆచార్య తేజస్వి కట్టిమని తొలుత జ్యోతి ప్రజ్వలనం చేసి వ్యవస్థాపక దినోత్సవ కార్యక్రమాలను లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అయిదు వసంతాలను పూర్తి చేసుకున్న కేంద్రీయ గిరిజన విశ్వ విద్యాలయమ ఎన్నో మైలు రాళ్ళనిదాటి, మరెన్నో పరిశోదనాత్మకమైన, విద్యా పరమైన విజయాలను చవి చూసిందని అలాగే చాలా ఒడిదుడుకులు, సవాళ్లను ఎదుర్కొని ఆరవ వసంతం లోకి లోకి రావడం ముదావహమని యూనివర్సిటీ అభివృద్ధిపదం లో నడవాలంటే మంచి భోదనా సిబ్బంది, లేబొరెటరీలు, హాస్టల్స్, ఆటస్థలము, జిమ్నసియం తదితరమైనవి కలిగి ఉండాలని వాటిని సమకూర్చడం లో విశ్వవిద్యాలయ యాజమాన్యం అహర్నిశలు కృషి చేస్తోందని, విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధికి దోహదం చేస్తుందని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సహకారంతో ఈ విశ్వవిద్యాలయాన్ని ప్రపంచ స్థాయి విశ్వ విద్యాలయమ గా తయారు చేస్తామని తెలిపారు. అనంతరం సిటియు రిజిస్ట్రార్ ఆచార్య తంత్రవాహి శ్రీనివాసన్ మాట్లాడుతూ విశ్వవిద్యాలయం ఏయే ఉద్దేశ్యాలతో స్థాపించబడింది, ఏవిదంగా అభివృద్ధి చెందింది, రాబోయే రోజులలో విశ్వవిద్యాలయం చేపట్టబోయే వివిధ పరిశోదనలు, విద్యా, ఉద్యోగ, ఉపాది కోర్సులు వివరాలను వివరించడం జరిగినది. ఈ కార్యక్రమం లో ప్రొఫెసర్ శరత్చంద్ర బాబు, ప్రొ. జితేంద్ర మోహన్ మిశ్రా, ఛైర్మన్ డా.అనిరుధ్ కుమార్, డా.పరికిపండ్ల శ్రీదేవి, డా.దివ్య, డా. ప్రమా, ఏవో డాక్టర్ ఎన్ వి ఎస్ సూర్యనారాయణ, డా. గంగునాయిడు మండల తదితర అద్యాపకులు, ఆద్యాపకేతరులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విశాఖ నుంచి బస్సుసౌకర్యం కల్పించాలి

మండల బీజేపీ అధ్యక్షురాలు ఆదిలక్ష్మి

విశాలాంధ్ర-జామి : విశాఖపట్నం నుండి జామి వచ్చేందుకు బస్సు సౌకర్యం కల్పించాలని మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షురాలు రాయవరపు ఆదిలక్ష్మి కోరారు. ఈమేరకు సోమవారం మండల గ్రీవెన్స్‌లో ఆమె తన వినతిపత్నంను ఎంపిడివో వి.తిరుమలరావుకు అందజేసారు. ఈసందర్భంగా ఆదిలక్ష్మి మాట్లాడుతూ ఈ ప్రాంత వాసులు విశాఖ పనులు కోసం, వైద్య నిమిత్తం తరుచూ వెళ్తుంటారని అన్నారు. ఉదయం సమయంలో జామినుంచి విశాఖకు బస్సులు ఉన్నా, తిరిగి విశాఖనుంచి వచ్చేందుకు ఎటువంటి బస్సు సౌకర్యాలు లేవని తెలిపారు. దీంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. అధికారులకు ,ప్రజాప్రతినిధులకు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకొనేవారే లేరన్నారు. అలాగే విజయనగరం నుంచి జామి రావటానికి రాత్రి 8.30లతో లాస్టు బస్సు ఉందని, వివిధ పనులు నిమిత్తం, పోటీపరీక్షలకు హాజరయ్యే నిరుద్యోగులు, విద్యార్థులు,చిన్న చిన్న ఉద్యోగాలు చేసుకొనేవారు జిల్లా కేంద్రంనుంచి రాత్రి సమయంలో వచ్చేందుకు ఇబ్బందులు పడుతున్నారన్నారు. అధికారులు స్పందించి బస్సు సౌకర్యం కల్పించాలని కోరారు.

రామనారాయణంలో శ్రావణ శోభ

విశాలాంధ్ర-విజయనగరం రూరల్ : శ్రీ రామనారాయణం పుణ్యక్షేత్రం లో సోమవారం శ్రావణమాసం సందర్భంగా కలశ స్థాపన, విశేష కుంకుమార్చనలు జరిగినవి. వేదమంత్రాలు నడుమ అర్చకులు చాణక్య, హర్ష, తేజ , అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. శ్రావణ మాసాన్ని పురస్కరించుకుని ఈ నెల రోజులూ ఉదయం, సాయంత్రం విశేష కుంకుమార్చనలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు .ఈ ఉత్సవంలో ఎన్ సి ఎస్ ట్రస్ట్ సభ్యులు నీరజవల్లి తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదలకు నిత్యవసర సరుకులు పంపిణీ

విశాలాంధ్ర-జామి : మండలం లోని విజినిగిరి గ్రామంలో హెల్పింగ్ హాండ్స్ అసోషియేషన్ ద్వారా నిరుపేదలకు, అలాగే గ్రామస్థులుకు అనేక సహాయ సహకారాలు అందజేస్తున్నారు. ప్రతీ నెలా నిరుపేదలను ఎంపిక చేసి వారికి కుటుంబ అవసర నిమిత్తం కావాల్సిన నిత్యవసర వస్తువులను అందజేస్తున్నారు. అందులో భాగంగా ఈనెల పంపిణీని ఆదివారం రాత్రి గ్రామంలోని రామాలయం వద్ద నిర్వహించారు. పలువురు నిరుపేదలకు నిత్యవసర సరుకులను గ్రామ పెద్దల ద్వారా అందజేసారు. ఈకార్యక్రమంలో అసోషియేషన్ అధ్యక్షుడు కొవ్వాడ సన్యాసినాయుడు, సభ్యులు కిలారి శ్రీనివాసరావు, మిడతాన తాతంనాయుడు, టి. ప్రసాద్, కె. కిరణ్, కాకర శ్రీనివాస్,నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

చందలూరు జడ్పీ హైస్కూల్లో డిజిటల్ లైబ్రరీని ప్రారంభించిన ఎమ్మెల్యే కోళ్ల

విశాలాంధ్ర -లక్కవరపుకోట: మండలంలోని చందలూరు జడ్పీ హైస్కూల్లో సాహసం స్వచ్ఛంద సంస్థ ట్రస్ట్ చైర్మన్ మాచవరపు గణేష్ ఏర్పాటుచేసిన డిజిటల్ లైబ్రరీని ఎస్కార్ట్ ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి చేతుల మీదుగా సోమవారం ఆమె ప్రారంభించారు. ఈ డిజిటల్ లైబ్రరీ విద్యా పరంగా వెనుకబడిన తరగతి విద్యార్థుల కొరకు ఉన్నత చదువులకు ఎదిగే విధంగా ఉపయోగపడుతుందని. ఆమె అన్నారు ముందుగా ఉపాధ్యాయ బృందం పుష్పగుచ్ఛం ఇచ్చి ఆమెను సాధారణంగా స్వాగతించారు డిజిటల్ చైత్ర ద్వారా విద్యార్థులు ప్రతిభను నేర్చుకోవచ్చని ఆమె తెలిపారు. విద్యార్థులకు మెరుగైన విద్యను అందించేందుకు ఈ డిజిటల్ లైబ్రరీ ఉపయోగపడుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కొల్లి వెంకటరమణమూర్తి ఉపాధ్యాయ బృందము తదితరులు పాల్గొన్నారు.

తెర్లాం లో మాదిగ దండోరా విజయోత్సవ సభ

విశాలాంధ్ర-తెర్లాం: స్థానిక మండల పరిషత్తు కార్యాలయము ఆవరణలో సోమవారం సాయంత్రం ఎమ్మార్పీఎస్ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు జి మునిస్వామి, జడ్పిటిసి ప్రతినిధి జి రామారావు, స్థానిక సర్పంచ్ బోనెల రూప, మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు ఓలేటి. సింహాచలం ఆధ్వర్యంలో నిర్వహించిన మాదిగ దండోరా విజయోత్సవ సభ ఘనంగా జరిగింది. ఈ పలువురు వక్తలు మాట్లాడారు. అనంతరం విజయోత్సవ సందర్భంగా ఆనందోత్సవం మధ్య కేక్ కత్తిరించారు. అనంతరం విజయోత్సవ సభకు ముగింపు యుగంధర్ తెలిపారు.

వరిసేద్యంపై అవగాహన

విశాలాంధ్ర-గంట్యాడ : గంట్యాడ మండలం తామర పల్లి సిరిపురం గ్రామాలలో వారి సేద్యంపై అవగాహన కల్పిస్తున్న రీజనల్ టమాటిక్ ఆఫీసర్ హేమ సుందర్ డీపీఎం స్వామి నాయుడు అనిత ఫీల్డ్ విజిట్ చేయడం జరిగినది. వరిలో లైన్స్ షోయింగ్ క్వాలిటీ జీవామృతం డెమో చేయడం పై రైతులకు అవగాహన కల్పించడం జరిగినది కాంపాక్ట్ బ్లాక్ ఫీల్డ్ చూసి వరిలో రాజీలేని సూత్రాలు వాటి ఉపయోగాలు గురించి రైతులకు అవగాహన కల్పించడం జరిగినది. ఈ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్ ఈశ్వరమ్మ యూనిట్ ఇన్చార్జి ఎర్ని బాబు గాయత్రి ఫార్మర్ సైంటిస్టు ఐ సి ఆర్ పి లు పాల్గొన్నారు.

కేజీబీవీ విద్యాలయాన్ని సందర్శించిన ఎంఈఓ త్రినాధరావు

విశాలాంధ్ర-తెర్లాం: మండలంలో సోమవారం కుమ్మరి పేటలో ఉన్న కేజీబీవి మండల విద్యాశాఖ అధికారిజె. త్రినాధ రావు సందర్శించారు. మొదట విద్యార్థు విద్యార్థుల తరగతి సామర్థ్యాన్ని పరీక్షించే సంతృప్తి చెందారు. స్టోర్ రూమ్ లో ఉన్న సామాన్లను తనికే చేశారు. వంటగదిలో ఉన్న సామాన్లను నిశితంగా పరిశీలించారు. అనంతరం మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం మరుగుదొడ్లను పరిశీలించి ఆయాలకు పలు సూచనలు చేశారు. ఈయనతో కేజీ బి.వి.ప్రిన్సిపాల్ పాల్గొన్నారు.

మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు ఎమ్మెల్యే పుస్తకాలు అందజేత

ఎంపిపి పొట్నూరు ప్రమీల

విశాలాంధ్ర-గుర్ల: ఈ సందర్భంగా ఎమ్మెల్యే కళావెంకటరావు మాట్లాడుతూ విద్యాభివృద్ధి అంటే..విద్యార్థుల్లో విద్యాప్రమాణాలు పెంచి, సృజనాత్మకత పెంచేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. విద్యార్థుల సామర్థ్యం పెంచి మంచి ఫలితాలకు కృషి చేయాలన్నారు.విద్యార్థుల సమగ్ర అభివృద్దే మా లక్ష్యంగా ఎన్డీయే ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని, సమాజంలో మంచి గుర్తింపు తెచ్చుకోవాలని చీపురుపల్లి శాసనసభ్యులు శ్రీ కిమిడి కళావెంకటరావు ఆకాక్షించారు.కూటమి ప్రభుత్వం వచ్చాక పేదవిద్యార్థులకు మరింత ఊరట కలిగిందని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు నోటు పుస్తకాలు, బ్యాగులు, అచ్చు పున్తకాలు అందిస్తామని విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ గతంలో హామీ ఇచ్చారని.ఆ మాట ప్రకారం తొలి విడతగా నోట్ బుక్స్, బ్యాగులను కళాశాలలకు పంపిణీ చేశారని అన్నారు.వైకాపా పాలనలో ఇంటర్ విద్యార్థులు పుస్తకాలకు నోచుకోలేదు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేరే విద్యార్థులు అందరూ పేదవారే. ప్రభుత్వ మారడంతో తమకు పుస్తకాలు అందించేందుకు చర్యలు చేపట్టడం ఆనందంగా ఉందని విద్యార్థులు తెలిపారు.ప్రస్తుతం నోట్ పున్తకాలు, బ్యాగులు వచ్చాయని, వాటిని త్వరలో విద్యార్థులకు పంపిణీ చేయనున్నట్లు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి శీర అప్పలనాయుడు, రాష్ట్ర బీసీ సెల్ ఆర్గనైజర్ సెక్రెటరీ వెన్ని సన్యాసినాయుడు,టి. కిరణ్ బాబు, మండల పార్టీ అధ్యక్షుడు మహేశ్వరరావు, సంచాన సన్యాసినాయుడు, తదితరులు పాల్గొన్నారు.

శుభ తిథి భోజనానికి దాతల సహకారం

విశాలాంధ్ర-బాడంగి: ప్రజలు, దాతల భాగస్వామ్యంతో దేన్నైనా సుసాధ్యం చేయగలమని భావిం చిన ప్రభుత్వం తాజాగా 'శుభ తిథి భోజనం' పేరుతో ప్రభుత్వ పాఠశాలల్లో దాతల సౌజన్యంతో ఒకరోజు ఆహారం వడ్డించే కార్యక్రమ నిర్వహణకు ఆదేశించింది. దీనికి బాడంగి జడ్పీపాఠశాలలో దాతలు, గ్రామపెద్దల నుంచి మంచి సానుకూల స్పందన వ్యక్తమైంది.మూడు,నాలుగు రోజుల నుంచి దాతలు ప్రధానోపాధ్యాయులు దత్తి సత్యన్నారాయణను కలుసుకుని తిథి భోజనంలో కొన్ని ఆహార పదార్థాలు తాము పెడతామని,అవకాశం కల్పించాలని కోరుతు న్నారు.మొత్తంగా ప్రభుత్వం దాతల తోడ్పాటు తీసుకోవాలని సూచించడంతో పాఠశాల నిర్వహణలోనూ వారిని మరింత భాగస్వాములను చేసుకోవడం, సమన్వయం ఏర్పడుతుందని తెలిపారు.మొదటిరోజు స్థానిక ఎంపీటీసీ దేవరాపల్లి శ్రీనివాసరావు,రెండవ రోజు వీరసాగరానికి చెందిన లచ్చుపతుల శేషగిరి, మూడవరోజు కోడూరుకు చెందిన తాపీమేస్త్రి సనాటి భూషణం,నాల్గవరోజు రామభద్రపురం మండల కేంద్రానికి చెందిన విశ్రాంత ఎలక్ట్రికల్ లైన్ మెన్ దొంతల సింహాద్రి ఏర్పాటు చేశారు 500 మంది పిల్లలకు శుభ తిథి భోజనంలో పళ్ళు, స్వీట్ వంటివి పెట్టడానికి ఒక్కొక్కరు 3000 చొప్పున ఖర్చు చేసారు. ఈ కార్యక్రమం జరగటానికి దాతలు ముందుకు రావటానికి ప్రత్యేక ఉపాద్యాయుడు కొల్లి ఈశ్వరరావు మంచి సహకారం అందిస్తున్నారని తెలిపారు ఈ కార్యక్రమంలో రమేష్,సత్యాన్నరాయణ, రామారావు,కేతిరెడ్డి ఈశ్వరరావు, విజయమ్మ పాల్గొన్నారు.

విద్యార్థులకు కంటి పరీక్ష

విశాలాంధ్ర-పూసపాటిరేగ: బాలికా విద్యాలయంలో విద్యార్థులకు కంటి పరీక్షలు.జాతీయ అందత్వ నివారణ కార్యక్రమం లో భాగంగా వైద్యాధికారి డాక్టర్ రాజేష్ వర్మ ఆధ్వర్యంలో లో పూసపాటిరేగ కస్తూరిభా బాలికా విద్యాలయం లో 185 మంది బాలికలకు కంటి పరీక్షలు జరిగాయి. ఈ సందర్భంగా వైద్యా ధికారి ఈ కార్యక్రమం లక్ష్యాలను తెలియజేసారు. ప్రధానంగా దృష్టి దోషాలు ఉన్న పిల్లలను గుర్తించి వారికి ఉచిత కళ్ల అద్దాలు పంపిణీ, మెల్లకన్ను, వి టమిన్ ఏ లోపాలు ఉన్న పిల్లలను గుర్తించి తగు జాగ్రత్తలు తీసుకొనేలా జేయడం జరుగుతుందని. మన మండలం లోని అన్ని పాఠశాలలలో ఈ సంవత్సరానికి కార్యాచరణ రూపొందించడం జరిగిందని తెలియ జేశారు. స్వామి కంటి ఆసుపత్రి ఆప్తాలామిక్ ఆఫీసర్ రమేష్ ఈ పరీక్షలు చేయడం జరిగింది. మొత్తం 9 మంది బాలికలకు ఉచిత కళ్ళఅద్దాలకు సిఫారసు చేయడం అయినది.ఈ కార్యక్రమానికి మండల విద్యాశాఖాధికారి పాపినాయుడు, కె జిబివి ప్రిన్సిపాల్ భారతి, ఆరోగ్య సహాయకులు ఆర్. వి. రమణ, సిబ్బంది పాల్గొన్నారు.

నగరపాలక సంస్థ కార్యాలయంలో 9 వినతులు



విశాలాంధ్ర-విజయనగరం టౌన్: సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయం లో నిర్వహించిన ప్రజా వినతుల పరిష్కార వేదికకు 9 వినతులు వచ్చాయి. పలువురు తమ సమస్యలను వెల్లడిస్తూ వినతి పత్రాలను నగరపాలక సంస్థ కమిషనర్ ఎంఎం నాయుడు నకు అందజేశారు. ఆయా వినతుల పరిష్కారానికై సంబంధిత విభాగ అధికారులకు కమిషనర్ ఆదేశించారు.టౌన్ ప్లానింగ్ విభాగానికి 2 ,ఇంజనీరింగ్ విభాగానికి సంబంధించి 4, శానిటేషన్ కు సంబంధించి 2, రెవెన్యూ సంబంధించి 1 చొప్పున వినతులు అందాయి. సిబ్బంది వినతులను స్వీకరించిన కమిషనర్ ఎంఎం నాయుడు సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. కార్యక్రమంలో ఏసీపీ అమ్మాజీ రావు, వివిధ విభాగాల సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్యవైశ్య యువజన సంఘం సాధారణ స్థాయి సమావేశం

విశాలాంధ్ర -శృంగవరపుకోట: ఆర్యవైశ్య యువజన సంఘం ఎస్.కోట వారి ఆధ్వర్యంలో సాధారణ స్థాయి సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర మంత్రివర్యులు టీజీ భరత్ పుట్టిన రోజు సందర్భంగా వారికి ఆర్యవైశ్య యువజన సంఘం ఎస్.కోట తరపున శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య యువజన సంఘం తాలూకా సంఘ స్థలంలో అభివృద్ధి పనులకే విశ్లేషించారు మరియు భవిష్యత్తు కార్యాచరణ పై మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు నానాజీ నివేదిక సంఘానికి తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షులు కె వి ఎస్ మూర్తి ఆర్యవైశ్య జిల్లా జాయింట్ సెక్రటరీ శ్రీనివాస్ వాసవి క్లబ్ సెక్రటరీ ఉప్పల విజయకుమార్ సంఘ ప్రతినిధులు సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి వారి దేవాలయం లో శ్రావణమాస పూజలు

విశాలాంధ్ర-డెంకాడ: డెంకాడ శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి వారి దేవాలయం లో శ్రావణ మాస పూజలు ప్రారంభమవుతున్నాయి. శ్రీనివాసుడి హృదయ స్థానంలో నిరంతరం వేంచేసి ఉండేటువంటి లక్ష్మీదేవికి ప్రీతికరమైనటువంటి మాసమే శ్రావణమాసం అని లక్ష్మీదేవి సకల సంపదలకు ప్రతీక. సకల సౌభాగ్యాలకు చిహ్నం. మనిషి సుఖమైన, శుభప్రదమైన జీవితం గడపడానికి కావలసిన సమస్త అంశాలను సంపదగానే పరిగణిస్తారనీ ధనధాన్యాలు, సంతానం, ఆరోగ్యం, జ్ఞానం ఇవన్నీ లక్ష్మీదేవి అనుగ్రహంతోనే లభిస్తాయనీ శ్రీనివాసుని పూజించిన వాళ్లంతా లక్ష్మీ కటాక్షానికై అర్హులని మన దేవాలయంలో అష్టలక్ష్మి ముదుపు పూజలు ధనలక్ష్మి, ధాన్యలక్ష్మి, సంతానలక్ష్మి, ధైర్యలక్ష్మి... వంటి పేర్లతో ఆయా అంశాలవారీగా వారివారి అభీష్టం మేరకు ఆరాధిస్తారనీ భక్తులు ముదుపులు కట్టి స్వామి అనుగ్రహాన్ని పొందచ్చు అనీ ఆలయ అర్చకులు కందూరి జగన్నాధాచార్య స్వామి చెప్పారు భక్తులందరికి స్వామిఅమ్మావర్ల అనుగ్రహము కలగాలి అని ఆశీర్వచనం చేశారు.

కాలువలలో పూడిక ప్రక్షాళన ప్రక్రియను కమిషనర్ పరిశీలన

విశాలాంధ్ర -విజయనగరం టౌన్ : నగరంలో వివిధ ప్రాంతాలలో జరుగుతున్న కాలువలలో పూడిక ప్రక్షాళన ప్రక్రియను కమిషనర్ ఎంఎం నాయుడు పరి శీలించారు. వీటి అగ్రహారం, రైల్వేస్టేషన్ ప్రాంతాలలో పర్యటించి కాలువలలో పేరుకుపోయిన చెత్త తొలగింపు కార్యక్రమాన్ని గమనించి తగు సూచనలు సిబ్బందికి చేశారు. ఏ ప్రాంతంలో కూడా కాలువల్లో పూడిక నిల్వ ఉండడానికి ఆస్కారం లేకుండా ఎప్పటికప్పుడు శుభ్రపరచాలని సిబ్బందికి ఆదేశించారు. అలాగే కాలువల్లో చెత్తలు వేయకుండా ప్రజలను చైతన్య పరచాలని చెప్పారు. నగరంలో 49వ నెంబరు సచివాలయాన్ని కమిషనర్ ఎం ఎం నాయుడు ఆకస్మిక తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించారు.పౌర సేవలు అందిస్తున్న తీరును అడిగి తెలుసుకున్నారు. సచివాలయం సిబ్బంది పనితీరు మరింత మెరుగుపరిచి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఆదేశించారు.

బాధితుల సమస్యలను తక్షణమే పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలి

జిల్లా అదనపు ఎస్పీ అస్మా ఫర్హీన్

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించి, వాటిని పరిష్కరించేందుకు 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవియన్స్ రిడ్రసల్ సిస్టం) కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్,ఐపిఎస్ ఆదేశాలతో అదనపు ఎస్పీ అస్మా ఫర్హీన్ సోమవారం నిర్వహించారు. ప్రజలనుండి ఫిర్యాదుదారుల నుండి అదనపు ఎస్పీ స్వయంగా ఫిర్యాదులు స్వీకరించి, వారి సమస్యలను శ్రద్ధగా విని, సంబంధిత పోలీసు అధికారులతో ఫోనులో మాట్లాడి, ఫిర్యాదుదారుల సమస్యలను వివరించి, వారి పట్ల సానుకూలంగా స్పందించాలని, పరిష్కారానికి చట్ట పరిధిలో చర్యలు చేపట్టి, ఫిర్యాదుదారులకు న్యాయం చేయాలని అధికారులను ఆదేశించారు. పబ్లిక్ గ్రీవియన్స్ రిడ్రసల్ కార్యక్రమంలో భాగంగా 35 ఫిర్యాదులను స్వీకరించారు. వీటిలో కుటుంబ కలహాలకు సంబంధించినవి 8 ఫిర్యాదులు, భూ తగాదాలకు సంబంధించినవి 17 ఫిర్యాదులు, మోసాలకు పాల్పడినట్లుగా 3 ఫిర్యాదులు, ఇతర విషయాలకు సంబంధించినవి 7 ఫిర్యాదులు ఉన్నాయన్నారు. అధికారులు ఫిర్యాదు అంశాలను పరిశీలించాలని, వాటి పూర్వాపరాలను విచారణ చేసి, ఫిర్యాదు అంశాలు వాస్తవాలైనట్లయితే చట్ట పరిధిలో చర్యలు చేపట్టాలని సంబంధిత పోలీసు అధికారులను ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన ఫిర్యాదులపై తక్షణమే స్పందించి, విచారణ చేపట్టి, 7దినాల్లో ఫిర్యాదుదారుల సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఫిర్యాదులపై తీసుకున్న చర్యల వివరాలను జిల్లా పోలీసు కార్యాలయానికి నివేదించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో విజయనగరం డిఎస్పీ ఆర్.గోవిందరావు, ఎస్పీ సిబి ఈ. నర్సింహమూర్తి, డిసిఆర్బి సిఐ శ్రీ జె. మురళి, డిసిఆర్బి ఎస్ఐలు మురళి, గణేష్, ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

మిషన్ ట్రాన్స్ ప్లాంటింగ్ ను పరిశీలించిన వ్యవసాయ అధికారి పి నిర్మల

విశాలాంధ్ర -డెంకాడ: మండలం లోని1 డెంకాడ గ్రామానికి చెందిన కొయినేని రమణ రైతు పొలంలో సోమవారం వ్యవసాయ అధికారి పీ నిర్మల మిషన్ ట్రాన్స్ ప్లాంటింగ్ ద్వారా 19 రోజుల నారును ఉదవడం విషయమును స్వయంగా పరిశీలించారు ఈ సందర్భంగా రైతులకు పలు సూచనలు సలహాలు చేశారు లేత నారు నాటడం వలన (15 రోజుల నుండి 25 రోజులు) నారు నాటడం వలన పిలకల సంఖ్య పెరిగి అధిక దిగుబడి వస్తుందని వరుసల మధ్య దూరం సమానం ఉండటం వలన ఈనిక ఒకేసారి ఉండి తాలుశాతం తగ్గుతుందని నాట్లు తక్కువ లోతులో (పైపైన) వేయడం వలన మొక్కల సాంద్రత సరిపడా ఉండి దిగుబడి పెరుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో వి ఏ ఏ అపర్ణ రైతులు పాల్గొన్నారు.

పాఠశాల యాజమాన్య కమిటీ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించాలి : ఎంఈఓ

విశాలాంధ్ర-వేపాడ : రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ నెల 8న జరగబోయే పాఠశాలల యాజమాన్య కమిటీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా చూడాలని ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు ఎంఈఓ జి.జగదీశ్వర్రావు,సూచించారు.మండల కేంద్రమైన వేపాడ విద్యా వనరుల కేంద్రంలో శనివారం మధ్యాహ్నం మండల విద్యా శాఖ అధికారి జి.జగదీశ్వర రావు, పి.బాల భాస్కరరావుల ఆధ్వర్యంలో అన్ని ప్రభుత్వ యాజమాన్య పాఠశాల ప్రధానోపాధ్యాయులు తో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 8వ తేదిన జరగబోయే పాఠశాల యాజమాన్య కమిటీ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా నిర్వహించాలని ప్రధానోపాధ్యాయులకు సూచించారు. ఎక్కడ ఎలాంటి అసంఘటిత కార్యక్రమాలకు చోటులేకుండా ఎన్నికలను విజవంతంగా, నిర్వహించాలన్నారు.ఈ ఎన్నికల కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కీలకపాత్ర పోషించాలని కోరారు. అంతరం రోజువారీగా నిర్వహిం చాల్సిన ఉపాధ్యాయులహాజరు, విద్యార్థుల హాజరు,మధ్యాహ్న భోజన పథకం నిర్వహణ ఫోటోలు, యుడిఐఎస్ఈ రోల్,ఫిజికల్ గా ఉన్న రోల్ సరిచుకోవాలని, అలాగే టి.ఐ.ఎస్.మొదలగు వాటిపై చర్చిం చారు. కార్యక్రమంలో స్కూల్ కాంప్లెక్స్ చైర్మన్లు, ప్రధానోపాధ్యా యులు, ఎం ఆర్ సి సిబ్బంది, సిఆర్ఎంటిఎస్ లు పాల్గొన్నారు.

సత్య కళాశాలలో నెల రోజుల పాటు సాఫ్ట్ స్కిల్స్ పై వర్క్ షాప్

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : స్థానిక తోట పాలెం లో గల సత్య డిగ్రీ%ఒ% పీజీ కళాశాలలో ఆగస్టు 5వ తేదీ నుంచి సెప్టెంబర్ 10 వరకు 30 రోజుల పాటు డిగ్రీ తృతీయ సంవత్సరం విద్యార్థులకు సాఫ్ట్ స్కిల్స్ పైన శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. ఈ శిక్షణను ఆంధ్ర ప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి సంస్థ, ఎస్‌జిబిఎస్ ఉన్నతి ఫౌండేషన్ బెంగళూర్ వాటి సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కళాశాల సంచాలకులు డాక్టర్ ఎం శశి భూషణ రావు, ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారులు పి. సురేష్,ఎస్. షణ్ముఖ రావు విచ్చేసారు. నైపుణ్యాభివృద్ధి సంస్థ కోఆర్డినేటర్ తరుణ్ పట్నాయక్, ఉన్నతి ఫౌండేషన్ ట్రెయినర్లుప్రత్యూష, శాంతి లత విచ్చేసారు.కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం వి సాయి దేవమణి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమాన్ని ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం శశి భూషణ రావు మాట్లాడుతూ విద్యార్థులు ఈ మంచి అవకాశాన్ని వినియోగించుకుని నైపుణ్యాలను అభివృద్ధి చేసుకొని మంచి అవకాశాలను అంది పుచ్చుకోవాలని అన్నారు. ఈ. నెలరోజులపాటు జరిగే వర్క్ షాప్ లో వివిధ అంశాలపై అనగా కమ్యూనికేషన్ స్కిల్స్, టీం వర్క్, అడాప్టబిలిటీ, గ్రూమింగ్, బాడీ లాంగ్వేజ్, ఇంటర్వ్యూ ఎలా ఎదుర్కొనాలి వంటి వాటి పై శిక్షణ వుంటుందని అన్నారు. చివరగా జాబ్ డ్రైవ్ కూడా వుంటుందని అందు చేత విద్యార్థులు నూటికి నూరుశాతం హాజరయి స్కిల్స్ పెంపొందించుకొవాలని అన్నారు.షణ్ముఖ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు కమ్యూనికేషన్ గ్యాప్ లేకుండా మనకు తెలిసినదానిని అవతల వారికి కరెక్ట్ గా కమ్యూనికేట్ చెయ్యగల నైపుణ్యాన్ని పెంచుకోవాలి అని, భయపడకుండా కాన్ఫిడెంట్ గా ఇంటర్వ్యూ ఎదుర్కొని మంచి అవకాశాలను అందిపుచ్చుకోవాలి అని అన్నారు.ఈ కార్యక్రమం లో కళాశాల ఎన్ ఎస్ ఎస్ ఆఫీసర్ బి. సూరప నాయుడు, ఎన్ సి సి ఆఫీసర్ కెప్టెన్ ఎం. సత్య వేణి, అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

వరి నాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలన

విశాలాంధ్ర-శృంగవరపుకోట : ఎస్ కోట మండలం వినాయక పల్లి గ్రామంలో మండల వ్యవసాయ శాఖ అధికారి కే రవీంద్ర నేతృత్వంలో వరి నాట్లు నాటే సందర్భంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు రైతులకు తెలియజేశారు పంట పొలంలో రైతులతో మాట్లాడుతూ వరి నాటేటప్పుడు ప్రతి20 మీటర్లకు ఖాళీ స్థలము వదులుతూ నాటాలని తద్వారా పంటకి గాలి సూర్యరశ్మి సక్రమంగా తగిలి చీడపురుగుల ఉద్ధృతి తగ్గుతాదని ఎరువులకి కలుపు తీయడానికి పురుగుమందులు పిచికారి చేయుటకు విలువ ఉంటుందని తెలియజేశారు.